క్లుప్తంగా

నేడు చిన్న చింతాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం


నూతన ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీ చిన్న చింతాలమ్మ విగ్రహం

కొయ్యలగూడెం: తూర్పుపేట శ్రీ కోదండరామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ చిన్న చింతాలమ్మ అమ్మవారి నూతన ఆలయాన్ని ఆదివారం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బెల్లాన శ్రీనివాస్ పేర్కొన్నారు. దివంగత మాజీ సర్పంచ్ కొల్లూరి విశ్వేశ్వరరావు దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొల్లూరు లక్ష్మీ రవీంద్రనాథ్ దంపతులచే ఈ ఆలయాన్ని నిర్మించారు. ఉదయం పది గంటల నుంచి నిర్వహించనున్న ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రంలో నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన చిల్లా వేణుగోపాలరెడ్డి, కృష్ణవేణి దంపతులు రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. దాత కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకుని పంచామృతాలతో అభిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగరావు పాల్గొన్నారు.

దొరసానిపాడులో గడ్డివామి దగ్ధం


దగ్ధమవుతున్న గడ్డివామిని ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ద్వారకాతిరుమల : మండలంలోని దొరసానిపాడులో కొందరు గుర్తుతెలియని ఆకతాయిలు నిప్పు అంటించడంతో ఒక గడ్డివామి శనివారం మధ్యాహ్నం దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం. దొరసానిపాడుకు చెందిన మనెల్లి బాలరాజు పశువుల మేతకని గ్రామంలోని ఒక ఖాళీ ప్రదేశంలో గడ్డివామి వేసుకున్నాడు. అయితే గుర్తుతెలియని కొందరు ఆకతాయిలు దానికి నిప్పు పెట్టడంతో మంటలు ఎగసిపడ్డాయి. భయాందోళనకు గురైన స్థానికులు భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.60 వేల వరకు నష్టం సంభవించినట్లు బాధితుడు బాలరాజు తెలిపాడు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ద్వారకాతిరుమల : నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం. ఆకివీడు మండలం రాజులపేట గ్రామానికి చెందిన మాంతి రమేష్(36) ఇటీవల మండలంలోని తిమ్మాపురానికి వచ్చి, తాపీ పనులు చేసుకుంటున్నాడు. ఇదిలా ఉంటే రమేష్‌కు అతని భార్యకు కొన్నాళ్ల క్రితం విడాకులు అయ్యాయి. అయితే వారం రోజులు క్రితం రమేష్ తన పిల్లలతో ఫోన్‌లో మాట్లాడాడు. అప్పటినుంచి దిగాలుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం రమేష్ భీమవరం మండలం బలుసుమూడికి చెందిన తాపీ మేస్త్రి కర్ణయిన సురేష్‌కు ఫోన్ చేసి తాను తిమ్మాపురంలోని కోకో తోటలో నిద్రమాత్రలు మింగినట్టు చెప్పాడు. దాంతో సురేష్ వెంటనే ఘటన స్థలానికి వెళ్లి, రమేష్‌ను భీమడోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం రమేష్ మృతి చెందాడు. సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుధీర్ చెప్పారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : వివాహిత ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేగవరానికి చెందిన పసల అపర్ణకు, తెలంగాణ రాష్ట్రం కల్లూరు మండలం పెదకోరుకొండి గ్రామానికి చెందిన దేవవరపు అభిలాష్‌కు 2022 మార్చిలో వివాహమైంది. వివాహ సమయంలో రూ.15 లక్షల కట్నంతో పాటు అలాగే 12 ఎకరాలు ఇచ్చేందుకు అపర్ణ తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. అయితే అప్పటి నుంచి సదరు పొలాన్ని అమ్మి డబ్బు తీసుకురావాలని భర్త అభిలాస్, కుటుంబసభ్యులు వేధిస్తున్నారని అపర్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పిలుపు
- ద్వారకాతిరుమలలో మాక్ పోలింగ్ నిర్వహణ


ద్వారకాతిరుమలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల : వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ద్వారకాతిరుమలలోని కాపు కళ్యాణ మండపంలో శనివారం ఎంపీటీసీలు, అలాగే జెడ్పీటీసీకి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటు ఎలా వేయాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ. మొదటి ప్రాధాన్యత ఓటును కవురు శ్రీనివాస్‌కు, రెండవ ప్రాధాన్యత ఓటును వంక రవీంద్రనాథ్‌కు వేయాలని సూచించారు. ప్రతిపక్షాలకు సంబంధించిన అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటికెవరు లొంగవద్దన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా మనమంతా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్, ఎంపీపీ బొండాడ మోహిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కారుమంచి రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగుపల్లి సుబ్బారావు, బొండాడ వెంకన్నబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉక్కుర్తి వెంకట్రావు, సర్పంచ్ కుంటం స్వర్ణలత, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, భోగరాజు చిన్ని, షేక్ బాషా, గుర్రాల లక్ష్మణ్, 15 మంది ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

జంగారెడ్డిగూడెం : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించే దిశగా పార్టీ శ్రేణులు కృషిచేయాలని ఆ పార్టీ జంగారెడ్డిగూడెం పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ నివాసానికి వెళ్లి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలించాలని కౌన్సిలర్‌లను మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మితో కలిసి పీపీఎన్ కోరారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు, వంకా రవీంద్రకు రెండవ ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, జిల్లా యూత్ అధ్యక్షుడు పీపీఎన్ గిరిబాబు, బత్తిన చిన్న, కౌన్సిలర్‌లు ఉగ్గం ప్రసాద్, నేకూరి కిషక్షర్, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకటన్న, గంజి వినోద్, షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జంగారెడ్డిగూడెం రూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఎ.పోలవరంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి ఎంపీటీసీల వద్దకు వెళ్లి 1వ ప్రాధాన్యత కౌరు శ్రీనివాస్, 2వ ప్రాధాన్యత ఓటును వంకా రవీంద్రలకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుద్దాల సీతారామరాజు, వైస్ ఎంపీపీలు నరెడ్ల బుజ్జిబాబు, మధు, ఎంపీటీసీలు పసుపులేటి వరలక్ష్మీ, దల్లి మోహనరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొయ్య లీలాధరరెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి, కనికళ్ల ప్రసాద్, కొదమ పద్మరాజు, తానిగడప రామకృష్ణ, వేముల చంటి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

కామవరపుకోట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధి సాధ్యమని కామవరపుకోట జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలో శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలకు కరపత్రాలు అందజేసి వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీల అభ్యర్థులు కవురు శ్రీనివాసరావుకు మొదటి ప్రాధాన్యత ఓటును, రెండవ ప్రాధాన్యత ఓటును వంక రవీంద్రనాథ్‌కు వేసి అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎంపీటీసీలు తమ్మిశెట్టి గిరిజ, మేడంకి పద్మ, బొల్లు వెంకట సత్యనారాయణ, పోలుమెట్ల ప్రశాంత్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మేడంకి చిన్న, రుద్రపాక నాగమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎ.పోలవరంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి


జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం


కామవరపుకోటలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ రమేష్, ఎంపీటీసీలు

మహిళలకు సామాజిక భద్రత కల్పించాలి


సదస్సులో మాట్లాడుతున్న వందనపు సాయిబాల పద్మ

జంగారెడ్డిగూడెం : మహిళలకు సామాజిక భద్రతను కల్పించాలని స్త్రీ శిశు సంక్షేమ రీజనల్ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయి బాల పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటికీ సమాజంలో సామాజిక భద్రత లేదని, మహిళలు అడుగడుగునా లైంగిక వేధింపులకు, అత్యాచారాలకు, ప్రేమ పేరిట అగంతకుల దాడులకు, పరువు హత్యలకు బలవుతున్నారన్నారు, అందరం కలిసి మహిళలకు సామాజిక భద్రత కల్పించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా సమాజంలో అసమానతలను తొలగించుటకు చిన్నప్పటినుండే నైతిక విలువలు పెంపొందించాలన్నారు. ఉపాధ్యాయులుగా ఈ విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీపీ సాల్మన్ రాజు, జిల్లా అధ్యక్షులు బి.రెడ్డి దొర, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే రంగావలి, పీఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ, విద్యా వికాస్ సంస్థల యాజమాన్యం వి.ప్రసన్న, ఎ.ప్రసన్న తదితరులు మాట్లాడారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం


ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : రాష్ట్రంలో సామాజిక సాధికారిత విప్లవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి నాంది పలికిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని అన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరచిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌లను మొదటి ప్రాధాన్యతా ఓటు, రెండో ప్రాధాన్యతా ఓటు వేసి వారిని గెలిపించాలని ఆయన కోరారు. ఆ దిశగా పోలవరం నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తమ ఓటు హక్కును వినియోగించుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ విజయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా జంగారెడ్డిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పారిజాతగిరిలో పూజలు


దాతలను సత్కరిస్తున్న అర్చకులు రవికుమారాచార్యులు

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరిలో శ్రీవెంకటేశ్వరస్వామి వారికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, ఆరాధన, తోమాలసేవ, తీర్థప్రసాదగోష్ఠి నిర్వహించారు. స్వామి వారిని విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దొంగరావిపాలెం (సిద్ధాంతం) నుంచి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో కాలి నడక ద్వారా వచ్చి స్వామిని దర్శించి మొక్కుబడులు చెల్లించికున్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ప్రత్యేక దర్శనం, అష్టోత్తరపూజలు, స్వామి వారి ప్రసాదవితరణ జరిపించారు. భక్తులకు వాసా నాగమణి, దొడ్డిపట్ల భార్గవ్, విత్తనాధుల త్రినాథ్ అన్నప్రసాద వితరణచేశారు. దాతలను అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, వేద పండితుల ఆశీస్సులతో సన్మానించారు.

శ్రీవారి సేవలో ఐఏఎస్ నూతన దంపతులు


పృథ్వీతేజ్, జాహ్నవి దంపతులకు శ్రీవారి మొమెంటోను అందజేస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమలకు చెందిన ఐఏఎస్ అధికారి యిమ్మడి పృథ్వీతేజ్, ఐఏఎస్ అధికారిణి జాహ్నవి దంపతులు శనివారం ఉదయం చినవెంకన్న ఆలయాన్ని సందర్శించారు. వీరి వివాహ వేడుక శుక్రవారం రాత్రి శ్రీవారి కొండపై ఘనంగా జరిగింది. దీన్ని పురస్కరించుకుని నూతన దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేశారు. ముందుగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు వారికి స్వామివారి శేష వస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఆలయ ఏఈఓ ఎం.దుర్గారావు శ్రీవారి మొమెంటోను, ప్రసాదాలను అందజేశారు.

రమణక్కపేట సమీపంలో దారి దోపిడీ?

పోలీసులమంటూ వ్యాపారుల నుంచి నగదు దోచుకెళ్లిన దుండగులు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : జీలుగుమిల్లి మండలం రమణక్కపేట సమీపంలో శనివారం రాత్రి దారి దోపిడీ జరిగినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట నుంచి జంగారెడ్డిగూడెం ద్విచక్ర వాహనంపై వస్తున్న ఉల్లిపాయల వ్యాపారస్తుల వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీ చేసినట్లు తెలిపారు. వ్యాపారులను అడ్డగించిన దుండగులు తాము పోలీసులమని చెప్పి వాహనదారులను తనిఖీ చేయాలని బెదిరించినట్లు సమాచారం. ఆ సమయంలో ఉల్లిపాయల వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తుల వద్ద రూ. 1,75,000 వరకూ నగదు ఉన్నట్లు గుర్తించిన దుండగులు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇంత డబ్బు ఎలా తీసుకువెళ్తారంటూ ప్రశ్నించి ఆ డబ్బును తీసుకుని వ్యాపారులను పోలీస్ స్టేషన్‌కు రమ్మని వారు కారులో ఉడాయించినట్లు సమాచారం. అయితే కొద్దిసేపటికి తాము మోసపోయామని తెలుసుకున్న వ్యాపారస్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిసింది. నకిలీ పోలీసుల చేతిలో మోసపోయిన వ్యాపారులు జంగారెడ్డిగూడెంకు చెందిన ఉల్లిపాయల వ్యాపారులని తెలిసింది. అయితే ఈ ఘటనపై పోలీసులు ఎటువంటి ప్రకటన చేయలేదు.

జేబు దొంగ అరెస్టు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలో శనివారం ఒక భక్తుడి జేబు కొట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం. పెనుగొండ మండలం సత్యన్నారాయణపురానికి చెందిన పితాని సుధాకర్ చినవెంకన్నను దర్శించిన తరువాత, స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యేందుకు ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నాడు. బస్సు కోసం ఎదురుచూస్తుండగా ఆకివీడుకి చెందిన మేకల తిమోతి అనే వ్యక్తి సుధాకర్ ప్యాంటు జేబులోని రూ.10 వేల నగదు దొంగిలించాడు. ఇది చూసిన అక్కడి ప్రయాణికులు కేకలు వేయడంతో తిమోతిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఇదిలా ఉంటే నిందితుడితో పాటు ఉన్న మరో వ్యక్తి పరారయ్యాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కోడిపందేలపై దాడి

ద్వారకాతిరుమల: రామసింగవరంలో కోడిపందేల స్థావరంపై శనివారం సాయంత్రం పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై టి.సుధీర్ చెప్పారు. వారి వద్ద నుంచి రూ.2,640 నగదు, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రామదండు జెండాల పంపిణీ

దెందులూరు: ఉగాది పర్వదినం రోజున దేవదేవరుల శోభాయాత్ర నిర్వహణ కోసం శనివారం దెందులూరులో రామదండు సభ్యులు 4 వేల జెండాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఉగాది రోజున శోభాయాత్ర నిర్వహిస్తామని,భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చేతిరాతల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థినులతో రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం డైరెకర్ట్ నిధి మీనా

చింతలపూడి : జాతీయ స్థాయి చేతిరాతల పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులను రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం డైరెకర్ట్ నిధి మీనా అభినందించారు. స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని సౌత్ ఇండియ స్థాయిలో గొట్టుముక్కల అమృత సాయి, రాష్ట్ర స్థాయిలో జలాది చంద్రిక, జిల్లా స్థాయిలో ఆకుల ఆణి హాసిని ప్రతిభ కనపరిచారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నిధి మీనా వారికి ప్రశంసా పత్రాలను అందచేశారు. హెచ్‌ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం సర్పంచ్ వెంకాయమ్మకు సన్మానం


సర్పంచ్ వెంకాయమ్మ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం : ఉపాధి హామీ పథకంలో నీటిసేకరణ సంరక్షణ పనులకు జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న బుట్టాయగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, దేవరాజు దంపతులను శనివారం బుట్టాయగూడెం మండల సర్పంచ్‌ల బృందం ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌ల సంఘం నాయకులు కుంజా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు సరియం లక్ష్మి, తాతి సీత, పెడకం విజయలక్ష్మి, తెల్లం రాముడు, మడకం రామలక్ష్మి, తెల్లం జయమ్మ, రవ్వా చంద్రకళ, జోడే సత్యదుర్గాప్రసాద్, ఉయికే బొజ్జిల చేతుల మీదుగా తెల్లం వెంకాయమ్మ, దేవరాజు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరియం చల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా..


కన్నాయిగుట్టలో బాధితులకు వస్తువులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ చల్లన్నదొర

వేలేరుపాడు : వేలేరుపాడు మండలంలోని కన్నాయిగుట్ట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు పలువురు దాతలు సాయం అందించి అండగా నిలుస్తున్నారు. వేలేరుపాడు తహసీల్దార్ కె చల్లన్నదొర శనివారం 27 గిరిజన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి గృహ అవసరాలకు ఉపయోగపడే 17 రకాల వస్తువులను అందజేశారు. తిర్లాపురం సర్పంచ్ సోడె విజయ, ఎంపీటీసీ కరటం ముత్తమ్మ, డిప్యూటీ తహసీల్దార్ పాయం రమేష్, వీఆర్వోలు సంగీతరావు, చీమల వెంకటేశ్వర్లు, తాటి బాలకృష్ణ, వీఆర్ఏలు పిట్టా రమేష్, రాంబాబు, గణపతి, తదితరులు పాల్గొన్నారు. ఏలూరు ఆశ్రమం ఆస్పత్రి ఆధ్వర్యంలో బాధితులకు చీరలు, దుప్పట్లు, వంట సామాగ్రి, పంపిణీ చేశారు. ఆసుపత్రి డైరెక్టర్ గోకరాజు రతీదేవి, ఆశ్రమం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే జంగారెడ్డిగూడెం వసుధ ఫౌడేషన్ ఆధ్వర్యంలో బాధితులకు గ్యాస్ స్టౌలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తహసీల్దార్ చల్లన్నదొర, సోడే ఫణి, చంద్రశేఖర్‌రావు, కొండపల్లి పండు, రామకృష్ణ, ముత్యాలరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. సీపీఐ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 11 రకాల వంటపాత్రలు, రెండు చీరలు, దుప్పట్లు, పురుషుల దుస్తులు మొత్తం కలిసి లక్షా 5వేల ఆర్థిక సాయం అందించారు. వేలేరుపాడు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.1500 చొప్పున రూ.40,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గసభ్యులు డేగా ప్రభాకర్, ఎండీ మునీర్, హేమశంకర్, కారం దారయ్య, సన్నేపల్లి సాయిబాబా, బాడిశ రాము, రమాదేవి, సాయమ్మ, చిన్నమ్మి, దేశమ్మ, ఇందిర, స్వాతి, విమల, వెంకటేశ్వర్లు, వీరయ్య పాల్గొన్నారు.

ముగిసిన కనకదుర్గమ్మ జాతర మహోత్సవాలు


విద్యుత్ వెలుగులలో తిరునాళ్లు


ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ

బుట్టాయగూడెం : రెడ్డిగణపవరంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కనకదుర్గమ్మ జాతర మహోత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. చివరి రోజు అమ్మవారిని వివిధ రకాల పండ్లతో అలంకరించి విశేష పూజలు జరిపారు. అష్టోత్తర శత కలశములతో శోభాయాత్ర నిర్వహించారు. అన్నసమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మూడు రోజులపాటు సెలవులు కావడంతో శనివారం రాత్రి తిరునాళ్లలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై ఎం.జయబాబు ఆధ్వర్యంలో సుమారు 80 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

బెదిరింపుల నేరంపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : నకిలీ డాక్యుమెంట్‌లతో తన స్థలాన్ని వేరొకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్‌ను చేయించడంతో పాటు తనను, తన భార్యను చంపుతానని బెదిరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన రంగు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాగర్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రంగు సత్యనారాయణకు జంగారెడ్డిగూడెంలో సర్వే నెంబర్ 332లో 793 గజాల స్థలం ఉంది. సదరు స్థలాన్ని భార్యపేరున రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే అదే గ్రామానికి చెందిన మహదేవ కాంతమ్మ ఆ స్థలాన్ని ఆక్రమించి, నకిలీ డాక్యుమెంట్‌లతో తన కుమార్తెలు శ్రీపాద రజిత, దూలబాక నర్మద పేరున రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు, ఆ స్థలాన్ని స్వర్ణవారి గూడానికి చెందిన వైకుంటరావుకు, తాడువాయి గ్రామానికి చెందిన వాసిరెడ్డి పుల్లారావుకు విక్రయించింది. అలాగే సత్యనారాయణ స్థలానికి వేసిన పెన్సింగ్‌ను కూడా తొలగించారని, సదరు స్థలాన్ని వదిలి వెళ్లమని, లేకపోతే చంపుతామని తన భార్యను, తనను బెదిరిస్తున్నారని సత్యనారాయణ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పార

భౌతిక దాడులు చేయడం తగదు

బుట్టాయగూడెం : త్రిపురలోని సీపీఎం కార్యకర్తలపై బీజేపీ దాడి చేయడాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి ఖండించారు. శనివారం ఆ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశంలోని మూడు రాష్ట్రాల ఎన్నికల తర్వాత బీజేపీ ప్రభుత్వం త్రిపుర రాష్ట్రంలోని సీపీఎం కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని అన్నారు. భౌతిక దాడులు చేయడం తగదని, దాడులు ఆపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి విన్నవించినట్లు చెప్పారు. తెల్లం దుర్గారావు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.